సాధారణ ప్రసవాలు పెంచాలి

● కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



చివ్వెంల : గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల అభ్యసన తీరును పరిశీలిస్తున్న కలెక్టర్



చివ్వెంల : తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్

సూర్యాపేట : ప్రభుత్వ ఆస్పత్రిలో సాధారణ ప్రసవాలు పెంచేలా వైద్యాధికారులు కృషి చేయాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్ అర్బన్ పీహెచ్‌సీ, ట్రైబల్ వెల్ఫేర్ బాలుర వసతి గృహం, అంగన్వాడీ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఏఎన్‌సీ రిజిస్టర్, ఎనీమియా కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలోకి వెళ్లి హాజరు వివరాలు పరిశీలించారు. పిల్లలు రోజూ అంగన్వాడీకి వచ్చేలా చూడాలని సూచించారు. గవర్నమెంట్ పబ్లిక్ స్కూల్‌ను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి చదివించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కరుణ రాణి, నవ్య, వార్డెన్ కోటేష్, అంగన్వాడీ టీచర్ పద్మ పాల్గొన్నారు.

చివ్వెంల: భూభారతి అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ, పీహెచ్‌సీ కార్యాలయాలతో పాటు, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కరించాలని సూచించారు. పరిశీలనకు వెళ్లినప్పుడు సంబంధిత డాక్యుమెంట్లను వెంట తీసుకెళ్లాలని అన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి మొక్కలు నాటారు. అదే విధంగా పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఓపీ వివరాలను వైద్యాధికారి భవానిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన తీరును పరిశీలించారు. హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ సంతోష్ కుమార్, హాస్టల్ వార్డెన్ కవిత, ప్రిన్సిపాల్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

హాయ్ పాపా..



సూర్యాపేట : పట్టణంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం తనిఖీచేసి చిన్నారిని ఆప్యాయంగా పలకరిస్తున్న కలెక్టర్

యోగా శిక్షణ కేంద్రం 11వ వార్షికోత్సవం



యోగా గురువు చాడ పాపిరెడ్డిని సన్మానిస్తున్న యోగా సాధకులు

సూర్యాపేట : సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం ఏర్పాటు 11వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా సాధకులు యోగా గురువు చాడ పాపిరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఫిజియోథెరపీ డాక్టర్ సతీష్ హాజరై మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులలో యోగాకు చాలా ప్రాముఖ్యత ఉందని అన్నారు. యోగా నేర్చుకోవడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం యోగా గురువు చాడ పాపిరెడ్డి మాట్లాడారు. 2014లో సూర్యాపేట యోగా శిక్షణ కేంద్రం స్థాపించి ఎంతో మందికి యోగా సేవలు అందిస్తున్నామని తెలిపారు. యోగా ద్వారా ఆకస్మిక గుండె పోటు, నిద్రలేమి, మానసిక ఒత్తిడిని జయించవచ్చని అన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన నల్లెడ సుదర్శన్ రెడ్డి, కట్ట మమత ఆయుష్ డిపార్ట్‌మెంట్‌లో ప్రభుత్వ ఉద్యోగం పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంత్ నిరంకార్ సంస్థ జిల్లా అధ్యక్షురాలు కదారి సరళ, యోగా సాధకులు జాల వెంకట్ రెడ్డి, వేల్పుల సుధాకర్, నల్లెడ సుదర్శన్ రెడ్డి, భాస్కరాచారి, వల్కి లింగయ్య, మల్లారెడ్డి, గోరెంట్ల శ్రీనివాస్, లింగయ్య, బాణాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంపీ కిరణ్‌కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



అర్వపల్లి : అడివెంల క్రాస్‌రోడ్డులో కేక్ కట్ చేస్తున్న మాజీ సర్పంచ్ పద్మ, నాయకులు



నూతనకల్ : కేక్ కట్ చేస్తున్న నాయకులు

నూతనకల్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కట్టా మల్లారెడ్డి, గుగులోతు కృష్ణ, పసుల అశోక్ యాదవ్, బొద్దుపల్లి అంజయ్య, ఇమ్మారెడ్డి రాజాబహదూర్‌రెడ్డి, బంటు బద్రి, జటంగి గణేష్, బొల్క సైదులు, గుగులోతు వీరన్న, మద్దెల సురేందర్, పెద్దింటి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఎంపీ కిరణ్‌కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి సురేష్‌గౌడ్, దగ్గుల మల్లయ్య, కోడి శ్రీశైలం, మల్లం సతీష్, వెంకటేశ్వర్లు, పులిగిల్ల లింగయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను అడివెంల క్రాస్‌రోడ్డు వద్ద బుధవారం రాత్రి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్ది పద్మ, పేరెల్లి ఉప్పలయ్య, మేడెబోయిన యాదయ్య, బోళ్ల వెంకన్న, ఎస్‌కే లతీఫ్, మేడెబోయిన సైదులు, జె.ఉమేష్, ఎస్.మల్సూరు, శివరాత్రి వీరయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అంబేద్కర్

తిరుమలగిరి : ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన ఉపాధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ బుధవారం ఆయనను ఢిల్లీలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు.

నాగారం : మండల కేంద్రంలో ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్‌కె.యాకుబ్‌వలీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాతి వీరమల్లు, పానుగంటి నరసింహారెడ్డి, ఎర్ర యాదగిరి, కడారి సోమయ్య, బయ్యం వెంకన్న, కొలిపాక సాయికుమార్, మంగదుడ్ల దశరథ, రాంరెడ్డి, చిప్పలపల్లి ఉపేందర్, షేక్ అక్బర్‌పాషా, పలువురు నాయకులు పాల్గొన్నారు.



మద్దిరాల : కేక్ కట్ చేస్తున్న నాయకులు



నాగారం : యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● మార్కెట్ కమిటీ చైర్మన్ వేణారెడ్డి



మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ వేణారెడ్డి

భానుపురి : రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. రానున్న సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మార్కెట్ అభివృద్ధి కోసం డైరెక్టర్లతో చర్చించి పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో ఉన్నత శ్రేణి కార్యదర్శి ఫసియొద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ధరావత్ వీరన్న నాయక్, ఆర్తి కేశవులు, చెన్నోజు నర్సింహాచారి, నకిరేకంటి బాలకృష్ణ, పచ్చిపాల వెంకన్న, అబ్దుల్ కరీం, మాడ్గుల నవీన్, ఉప్పల సత్యనారాయణ, గోపగాని పెద్ద వెంకన్న, దాసరి తిరుమలరావు, గోగుల పద్మ సత్తిరెడ్డి, యూడీసీ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

బీసీలు చైతన్యమైతే రాజ్యాధికారం సాధ్యం



మాట్లాడుతున్న కటకం నర్సింగరావు

తిరుమలగిరి : బీసీ కులాలు చైతన్యమైతే రాజ్యాధికారం సాధ్యమవుతుందని సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య అన్నారు. సోమవారం తిరుమలగిరిలో సబ్బండ కులాల నాయకుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీసీ కులాల హక్కులు, రిజర్వేషన్ల కోసం పోరాటం దిశగా బీసీలు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగరావు మాట్లాడుతూ బీసీలు తలోదారిన వెళ్తున్న కారణంగానే రాజ్యాధికారం సాధించలేకపోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఏఎస్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఆర్గనైజింగ్ కార్యదర్శి చుక్కల సత్యనారాయణ, గునగంటి శేఖర్ గౌడ్, చుక్కల పిచ్చయ్య, యారాల ప్రకాష్, చుంచు శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు, సామాజిక ఉద్యమకారులు కందుకూరి ప్రవీణ్, దీన్‌దయాళ్, పాశం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

మద్దిరాల : ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నేషనల్ లెవల్ మానిటరింగ్ టీం సభ్యులు సలీమ్‌కుమార్, సలేమూన్ అన్నారు. పోలుమల్లలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను బుధవారం వారు పరిశీలించారు. ఉపాధిహామీ పనులు, వన నర్సరీ నిర్వహణ, స్వయం సహాయక సంఘాల వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ గుండు వెంకన్న, పంచాయతీ కార్యదర్శి గంట మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



పెన్‌పహాడ్ : ఎంపీడీఓ జానయ్యకు వినతిపత్రం అందజేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు

అర్వపల్లి : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం అర్వపల్లిలో సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు, తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్‌లకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని క్యాడర్ల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్, టీపీటీఎఫ్, డీటీఎఫ్ బాధ్యులు ఎన్.వెంకటేశ్వర్లు, యాదగిరి, ఫజల్‌ఖాన్, కె.వీరయ్య, సీహెచ్. వెంకటేశ్వర్లు, ఆర్.నాగరాజు, జె.నాగయ్య, డి.నాగరాజు, ఆర్.యాదగిరి పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని ఈ – పంచాయతీ ఆర్‌జీఎస్‌ఏ కంప్యూటర్ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ బుధవారం ఎంపీడీఓకు ఈ – పంచాయతీ ఆపరేటర్లు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. గతంలో రూ.22,750 జీతం ఉండగా ప్రస్తుతం రూ.19,500 మాత్రమే ఇస్తుండడంతో ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్లు భిక్షం, గౌతమ్, విజయ్ కుమార్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి


పెన్‌పహాడ్: ఈ – పంచాయతీ, ఆర్‌జీఎస్‌ఏ కంప్యూటర్ ఆపరేటర్లకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జానయ్యకు వినతిపత్రం అందజేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం నేటి నుంచి విధులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్లు సైదయ్య, విశ్వం, శివ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : ఈ – పంచాయతీ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ మారయ్యకు కంప్యూటర్ ఆపరేటర్లు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ – పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చింతల సురేష్, గుంటకండ్ల రాధిక పాల్గొన్నారు.

చివ్వెంల : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ ప్రకాశ్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్‌పీఎస్ నాయకులు సీహెచ్ వెంకటేశ్వర్లు, చిలక రమేష్, జె. రమణ, సాహెబ్ అలీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాసరావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నబోయిన సోంబాబు, పుప్పాల వీరన్న, ఇరుగు యాదగిరి, కాంపల్లి శ్రీను, దామెళ్ల వెంకన్న, రెబ్బ వెంకటేశ్వర్లు, ఎల్. రేణుక పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

నాగారం : నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట జెడ్పీహెచ్‌ఎస్‌లో 1988–89 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని, ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దొండిరెడ్డి కృష్ణారెడ్డి, కోట అశోక్, కోమటి సత్యనారాయణ, సైరెడ్డి కృష్ణారెడ్డి, సోమ వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, రంగయ్య, ఆంజనేయులు, దాసరి కిష్టయ్య, మధు, ఈదుల రమేష్, రవీంద్రచారి, రామస్వామి, వెంకన్న, రామలింగయ్య, రాణి, పద్మ, మంజుల, వెంకటమ్మ, శోభారాణి, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కాచి వడబోసిన నీరు తాగాలి

ఆత్మకూర్ (ఎస్) : వర్షాలు కురుస్తున్నందున నీరు కలుషితమై వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, కాచి వడబోసిన నీటిని తాగాలని మండల వైద్యాధికారి మౌనిక అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం అన్నపూర్ణ, హెల్త్ అసిస్టెంట్ రాజేంద్రప్రసాద్, ఆశా కార్యకర్తలు కొల్లు మాధవి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ సభ్యత్వ నమోదు

తుంగతుర్తి : రాష్ట్రంలో మూతపడిన ప్రతి పాఠశాలను తెరవాలని డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి కొచ్చర్ల వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అన్నారం జిల్లా పరిషత్ పాఠశాలలో డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో డీటీఎఫ్ తుంగతుర్తి మండల అధ్యక్షుడు నవీన్ ప్రసాద్, జిల్లా కౌన్సిలర్లు మడిపెద్ది వెంకన్న, మిర్యాల మధు, వెంకట రెడ్డి పాల్గొన్నారు.

అనుమతులు ఇవ్వాలి

అర్వపల్లి : సాండ్ ట్యాక్సీ విధానంలో నూతనంగా దరఖాస్తులు చేసుకున్న ఇసుక ట్రాక్టర్లకు అనుమతులు ఇవ్వాలని పలువురు ట్రాక్టర్ల యజమానులు డిమాండ్ చేశారు. బుధవారం వారు జాజిరెడ్డిగూడెం శివారులోని తుంగగూడెం మూసీనది రీచ్ వద్ద ట్రాక్టర్లను నిలిపి నిరసన తెలిపారు. స్థానిక ట్రాక్టర్లకు అవకాశం కల్పించాలని కోరారు.

జీలుగ సాగుతో అధిక దిగుబడి

చివ్వెంల : జీలుగ సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు గుంపుల గ్రామంలో జీలుగ సాగును పరిశీలించి మాట్లాడారు. జీలుగ ఆకులను పొలంలో కలియ దున్నడం వల్ల భూసారం పెరుగుతుందని తెలిపారు. అదే విధంగా వరిసాగులో కాలిబాటలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు ప్రియాంక, వెంకట్ రెడ్డి, మానస, శైలజ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణాభివృద్ధి

● మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

సూర్యాపేట అర్బన్ : ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణాభివృద్ధి సాధ్యమని మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి అన్నారు. 100 రోజుల పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం స్థానిక 47వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛత, పారిశుద్ధ్యం నిర్వహణలో పౌరుల భాగస్వామ్యం, మున్సిపాలిటీ సేవలను వివరించారు. ప్రజల సహకారంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, నల్లగొండ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, ఆర్‌ఐలు ఎండీ గౌసుద్దీన్, ఇండ్ల మనోజ్, యాదగిరి, టీఎంసీ శ్వేత, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, వార్డు ఆఫీసర్ విజయ, వార్డు ఆర్‌పీలు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ ప్రశాంతం



సూర్యాపేట అర్బన్ : విద్యాసంస్థల బంద్‌లో పాల్గొన్న విద్యార్థి సంఘం నాయకులు



తిరుమలగిరిలో బంద్‌లో పాల్గొన్న విద్యార్థులు

సూర్యాపేట అర్బన్ : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ జిల్లా కేంద్రంలో విజయవంతం అయ్యింది. సూర్యాపేట పట్టణంలోని పాఠశాలలు, కళాశాలలను బంద్ చేయించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకుడు గడ్డం నాగరాజు, పీవైఎల్ నాయకుడు బండి రవి, లెనిన్, మాధవ్, శ్రావణ్, శివ, జస్వంత్, వినయ్, సంతోష్, శివతేజ పాల్గొన్నారు.

తిరుమలగిరి : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ తిరుమలగిరిలో ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలలు, కళాశాలలను బంద్ చేయించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ మండల అధ్యక్షుడు భాను, తనూష్, రామ్‌చరణ్ పాల్గొన్నారు.

నాగారం : విద్యార్థి సంఘాలు చేపట్టిన బంద్ నాగారం మండలంలో విజయవంతమైంది. కార్యక్రమంలో పీడీఎస్‌యూ మండల అధ్యక్షుడు కొల్లూరి గణేష్, రాము, పవన్, మహేష్ పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ బుధవారం మండలంలో ప్రశాంతంగా ముగిసింది. విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలలకు వెళ్లి బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సానబోయిన ఉపేందర్, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ, చిత్తలూరి ఉదయ్ కుమార్, వరికుప్పల మహేష్, వంశీ, వేణు, అఖిల్, భాష, మల్లేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం అర్వపల్లితోపాటు వివిధ గ్రామాలలో విద్యా సంస్థలను బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, కునుకు సాయిగణేష్, పెరసాని నరేష్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన బంద్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు ఆయా గ్రామాల్లోని పాఠశాలలు, కళాశాలలను బంద్ చేయించారు. కార్యక్రమంలో యూసుఫ్, కౌశిక్, జీవన్, బాలు నవదీప్ పాల్గొన్నారు.

నూతనకల్ : వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ మండల కేంద్రంలో బుధవారం విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, పీడీఎస్‌యూ నాయకులు మణి, శివ, బన్ని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి : గొర్రెలకు నీలి నాలిక వ్యాధి రాకుండా గొర్రెల పెంపకందారులు టీకాలు వేయించాలని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాంతీయ పశువైద్యశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి మాట్లాడారు. గొర్రెలకు వచ్చే నీలి నాలిక వ్యాధికి సంబంధించి ఈ నెల 29 నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు ఉచితంగా టీకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్య సహాయ సంచాలకుడు డాక్టర్ రవి ప్రసాద్, సిబ్బంది బుచ్చిబాబు, గణేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన



అనాజీపురం ఆదర్శ పాఠశాలలోని హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న పోలీసులు

సూర్యాపేటటౌన్ : బాలికలు ఏదైన సమస్య వస్తే భయపడి ఆందోళనకు గురికావొద్దని, ధైర్యంగా ఉండి సమస్యను పరిష్కరించుకోవాలని పట్టణ ఎస్‌ఐ మహేంద్రనాథ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో విద్యార్థులకు మంచి అలవాట్లు, సామాజిక అంశాలు, లక్ష్యం సాధించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

తిరుమలగిరి : పోలీస్ ప్రజాభరోసాలో భాగంగా బుధవారం రాత్రి తిరుమలగిరిలోని మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో పోలీస్ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, తిరుమలగిరి ఎస్‌ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో లక్ష్యం సులభంగా సాధించవచ్చని ఎస్‌ఐ గోపికృష్ణ అన్నారు. బుధవారం అనాజీపురంలోని పీఎంశ్రీ ఆదర్శ పాఠశాలలోని హాస్టల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ మురళీధర్‌రెడ్డి, వంశీ, భూపాల్, భీమేష్, శైలజ, నరేష్ పాల్గొన్నారు.

మద్దిరాల : విద్యార్థులు బాగా చదువుకొని మంచిపేరు తెచ్చుకోవాలని సీఐ నర్సింహారావు, ఎస్‌ఐ వీరన్న తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో పోలీసు ప్రజా భరోసా నిర్వహించి మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఓ తేజశ్రీ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం

నాగారం : నాగారం బంగ్లా గ్రామంలో లయన్స్‌క్లబ్ ఐ ఆస్పత్రి సూర్యాపేట, సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షుడు గుంటకండ్ల ముకుందారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తహసీల్దార్ హరికిషోర్‌శర్మ, ఎంపీడీఓ మారయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 50 మందికి కళ్లజోళ్లు, ఉచితంగా ఐడ్రాప్స్, మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ హాస్పిటల్ ప్రధాన కార్యదర్శి ఉప్పల రాజేంద్రప్రసాద్, క్యాంప్ ఆర్గనైజర్ బాణాల వీరేంద్రచారి, విజన్ టెక్నీషియన్ డాక్టర్ స్వాతి పాల్గొన్నారు.

క్లుప్తంగా

మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబాను కలిసిన రేఖ



న్యూఢిల్లీలో అల్కా లాంబాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బోయలపల్లి రేఖ

అర్వపల్లి : అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబాను న్యూఢిల్లీలోని ఇందిరాభవన్‌లో బుధవారం అడివెంల గ్రామానికి చెందిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. దేశవ్యాప్తంగా మహిళా సంక్షేమం కోసం అల్కా లాంబా ఎంతో కృషి చేస్తోందని చెప్పారు. రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ బలోపేతం, బూత్ స్థాయి కార్యకర్తల శక్తీకరణ, చేపట్టబోయే ఉద్యమాలపై చర్చించినట్లు రేఖ తెలిపారు.

2కోట్ల 11 లక్షల ఉచిత ప్రయాణాలు



మాట్లాడుతున్న ఆర్డీఓ వేణుమాధవరావు

సూర్యాపేట : మహాలక్ష్మీ పథకంలో భాగంగా సూర్యాపేట ఆర్టీసీ డిపో పరిధిలో మహిళలు 2కోట్ల 11 లక్షల ఉచిత ప్రయాణాలను పొందారని ఆర్డీఓ వేణుమాధవరావు అన్నారు. బుధవారం సూర్యాపేట డిపో ఆవరణలో నిర్వహించిన సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పథకం ప్రవేశపెట్టిన నాటినుంచి డిపో పరిధిలో రూ.122 కోట్లను మహిళలు ఆదా చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రవాణా అధికారి జయప్రకాష్‌రెడ్డి, డిప్యూటీ ఆర్‌ఎం భీమ్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ సైదులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో కాంస్యం



కాంస్య పతకంతో భవ్యశ్రీ

మద్దిరాల : మండల కేంద్రానికి చెందిన కొమ్ము భవ్యశ్రీ ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో నిర్వహించిన సీనియర్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ 2025 పోటీలలో కాంస్య పతకం సాధించింది. ఈ సందర్భంగా భవ్యశ్రీని తల్లిదండ్రులతోపాటు గ్రామస్తులు అభినందించారు.

ప్రతి అర్జీని పరిశీలించాలి

అర్వపల్లి : భూభారతి రెవెన్యూ సదస్సులలో రైతుల నుంచి వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కరించాలని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు కోరారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిశీలనపై సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జాజిరెడ్డిగూడెం మండలానికి సంబంధించి 1,697 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. గ్రామాల వారీగా వెళ్లి భూ సమస్యలను పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ పి.ప్రసన్న, గిర్దావర్లు ఆర్.జలందర్‌రావు, పాటి వెంకట్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్‌లు సరిత, మల్లేశ్వరి, ఆసియా, అశోక్, రికార్డు అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

రహదారిపై నాటేసి నిరసన



బురదమయంగా మారిన రహదారిపై నాటేసి నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ : అనాజీపురం నుంచి దోసపహాడ్ వెళ్లే ప్రధాన రహదారి గుంతలతో అధ్వానంగా మారిందని, రోడ్డు నిర్మించాలని కోరుతూ బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కమిటీ సభ్యుడు భోగరాజు శ్రీకాంత్ మాట్లాడారు. రోడ్డు గుంతలమయంగా ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొండేటి రాములు, ముత్తయ్య, వెంకన్న, సోములు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

పెన్‌పహాడ్ : విద్యార్థులు మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని ప్రిన్సిపాల్ కోడి లింగయ్య అన్నారు. బుధవారం అనాజీపురంలోని పీఎంశ్రీ ఆదర్శ పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఇన్‌చార్జ్ రాజయ్య, ఉపాధ్యాయులు గుర్రాల సోమయ్య, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.